



# మన మాట

ప్రతి పదం ప్రజల పక్షం

TELANAGANA సంపుటి 18 సంచిక 51

S tv SANDESH
ప్రతి మాట విలువైనది - ప్రతి దృశ్యం అరుదైనది

మంగళవారం | 10 డిసెంబర్ | 2024 | పేజీలు : 6

HYDERABAD | KARIMNAGAR | NIZAMABAD | NALGONDA | MAHABUBNAGAR | WARANGAL | KHAMMAM | AMARAVATHI | TIRUPATI | KURNOOL | ELURU | VISHAKAPATNAM | ANANTHAPURAM | KADAPA





# ప్రభుత్వాలు మారితే తల్లుల్ని మార్చేస్తారా?

**మార్చాల్సింది తలరాతలని కానీ తల్లుల్ని కాదు కదా..!**

**కాంగ్రెస్ ప్రభుత్వంపై నిప్పులు చెరిగిన కేటీయార్**

పదిహేనేళ్ల క్రితం తెలంగాణ ఉద్యమ యోధుడు కేసీయార్ చేపట్టిన ఆమరణ నిరాహార దీక్ష ఢిల్లీ పాలకుల్లో ప్రకంపనలు సృష్టించి వారి మెడలు వంచిన ఫలితంగానే డిసెంబరు 9న తెలంగాణా రాష్ట్ర ప్రకటన వెలువడిందని.. అందుకే ఇది తెలంగాణా ప్రజలు విజయ దివస్ గా జరుపుకుంటున్నారని కేటీయార్ అన్నారు. అటువంటి సంతోషకరమైన రోజున తెలంగాణాలోని కాంగ్రెస్ ప్రభుత్వం అసలైన తెలంగాణా తల్లి విగ్రహాన్ని పక్కన పెట్టి కాంగ్రెస్ తల్లి విగ్రహాన్ని సచివాలయంలో ప్రతిష్ఠించడం తెలంగాణా సంస్కృతిపై దాడి చేయడమే అన్నారు కేటీయార్. ప్రభుత్వాలు మారితే తల్లిని మార్చేస్తారా? మార్చాల్సింది ప్రజల తలరాతలనే కానీ తల్లుల్ని కాదు కాంగ్రెస్ సన్నాసులారా అని కేటీయార్ తీవ్ర స్వరంతో అన్నారు. కేసీయార్ దీక్షా విజయ దివస్ ను పురస్కరించుకుని మేడ్చల్ మల్కాజగిరి జిల్లా గండిమైసమ్మ లో బి.ఆర్.ఎస్. జిల్లా కార్యాలయంలో ప్రతిష్ఠించిన తెలంగాణా తల్లి విగ్రహాన్ని కేటీయార్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిపై మండి పడ్డారు. ఏ కేసీయార్ ఉద్యమం కారణంగా తెలంగాణా రాష్ట్రం వచ్చిందో ఆ కేసీయార్ జ్ఞాపకాలు లేకుండా



చేయాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విఫలయత్నాలు చేస్తున్నారని కేటీయార్ విమర్శించారు. ఎవరు ఎన్ని కుట్రలు చేసినా తెలంగాణా చరిత్ర ఉన్నంత కాలం తెలంగాణా సాధించింది కేసీయారేనని ప్రతీ ఒక్కరూ చెప్పుకుంటారని కేటీయార్ అన్నారు. అదే సమయంలో రేవంత్ రెడ్డి తెలంగాణా ద్రోహిగా చరిత్రలో మిగిలిపోతారని వ్యాఖ్యానించారు. కేసీయార్ పై దుగ్ధతో తెలంగాణా సంస్కృతిని ..ఆనవాళ్లను చెరిపేసే కుట్ర జరుగుతోందన్నారు కేటీఆయర్. ఆర్టీసీ లోగోలో కాకతీయ కళాతోరణాన్ని మాయం చేశారు. తెలంగాణా తల్లి విగ్రహంలో బతుకమ్మ మాయం అయ్యింది. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన తర్వాత బతుకమ్మ చీరలు మాయం అయ్యాయి. సాంస్కృతిక చిహ్నంలో చార్మినార్ మాయం అయ్యింది. అసలు తెలంగాణానే మాయం చెయ్యాలన్న కుట్ర చేస్తున్నారు కాంగ్రెస్ పాలకులు అని కేటీయార్ విరుచుకు పడ్డారు.







# భారత మాత తో పాటు పలు రాష్ట్రాల తల్లుల విగ్రహాలకు కిరీటాలున్నాయి

## తెలంగాణా తల్లిని మాత్రం బీదరాలిగా చూపించే కుట్ర చేస్తున్నారు



తెలంగాణా తల్లిని చిన్న చూపు చూస్తున్నారు. ఆమెను తక్కువ చేసి చూపించే కుట్ర చేస్తున్నారు. 2007లో తెలంగాణా ఉద్యమంలో తెలంగాణా తల్లి విగ్రహానికి మన వైతాళికులు, సాహితీ వేత్తలు, ఉద్యమకారులు, శిల్పులు, కళాకారులు, మేధావులు అందరూ కలిసి ఒక రూపాన్ని ఆవిష్కరించారు. నేడు రేవంత్ రెడ్డి ప్రభుత్వం వచ్చి తెలంగాణా తల్లికి కిరీటం, ఆభరణాలు లేకుండా తల్లిని బీదరాలిగా చూపించే కుట్ర చేస్తున్నారు. అసలు తెలంగాణా తల్లి విగ్రహాన్ని మార్చమని మిమ్మల్ని ఎవరు అడిగారు? ఎవరు అభ్యంతరం చెప్పారు? అంటూ కేటీయార్ ఆగ్రహం వ్యక్తం చేశారు. స్వాతంత్ర్య పోరాట సమయంలో భారత మాత విగ్రహానికి రూపకల్పన చేశారు. భారత మాత దర్జాగా బంగారుఆభరణాలతో, వజ్ర వైఢూర్యాలు పొదిగిన కిరీటంతో కళ కళ లాడిపోవాలని నాటి పెద్దలు అనుకున్నారు. ఆ విగ్రహాన్ని వారణాసిలో గాంధీజీ ఆవిష్కరించారు. అదే రూపంతో కూడిన భారత మాత విగ్రహాన్ని హరిద్వార్ లో ఇందిరా గాంధీ ఆవిష్కరించారు. ఉమ్మడి ఆంధ్ర ప్రదేశ్ లో తెలుగు తల్లి విగ్రహం కూడా బంగారు ఆభరణాలతో మిల మిల మెరిసిపోతూ ఉండేది. మన పొరుగునే ఉన్న తమిళనాడు , కర్నాటక రాష్ట్రాల్లోనూ అక్కడి పాలకులు, ప్రజలు తమ రాష్ట్ర మాత విగ్రహాలను దర్జాగానే రూపొందించారు. కానీ కాంగ్రెస్ సన్నాసులు మాత్రం మన తెలంగాణా తల్లి విగ్రహాన్ని మాత్రం బీదరాలిగా కనిపించేలా చూపిస్తున్నారు. రాష్ట్రం దివాళా తీసిందన్నట్లు.. కాంగ్రెస్ పాలకుల భావ దారిద్ర్యానికి ప్రతీకగా తెలంగాణా తల్లి విగ్రహాన్ని రూపొందించి తెలంగాణా సంస్కృతిని అవమానించారు అని కేటీయార్ నిప్పులు చెరిగారు. నా తెలంగాణా కోటి రతనాల వీణ అన్న దాశరథి మాటలపై కానీ తెలంగాణా ఉద్యమకారులు, కళాకారుల ఆలోచనలపై కానీ కాంగ్రెస్ నేతలకు అవగాహన కూడా లేదన్నారు కేటీయార్. కేసీయార్ కు చరిత్రపై అవగాహన ఉంది కాబట్టే..తెలంగాణా సంస్కృతిపై గౌరవం ప్రేమ ఉన్నాయి కాబట్టే తెలంగాణ సంస్కృతికి అద్దం పట్టేలా తెలంగాణా తల్లి విగ్రహానికి రూపకల్పన చేయించారని కేటీయార్ గుర్తు చేశారు. మన గద్వాల పోచంపల్లి పట్టు చీర కట్టుకుని... మన కరీంనగర్ మెట్టెలు పెట్టుకుని..తెలంగాణా జొన్నకంకులు చేత పట్టుకుని ..తల్లి కిరీటంలో మన కోహినూరు వజ్రాన్ని పొదిగి..రూపొందించిన తెలంగాణా తల్లి విగ్రహం మన జాతి జనులు మెచ్చుకునేలా చూడగానే దండం పెట్టాలనిపించేలా రూపొందించారని గుర్తు చేశారు.














## హంతకులే సంతాపం ప్రకటించినట్లు కర్కశ కాంగ్రెస్ నేతలు వ్యవహరిస్తున్నారు

1952 నుండి తెలంగాణా ఉద్యమాన్ని అణచివేస్తూ వచ్చిన కాంగ్రెస్ పాలకులు 2014 వరకు వందలాది మంది తెలంగాణా బిడ్డల్ని పొట్టన పెట్టుకున్నారని కేటీయార్ ఆగ్రహం వ్యక్తం చేశారు. హంతకులే సంతాప తీర్మానం చదివినట్లు తెలంగాణా బిడ్డల ప్రాణాలు తీసిన కాంగ్రెస్ పాలకులే ఇపుడు తెలంగాణా తల్లి విగ్రహం గురించి మనకి సుద్దులు చెబుతున్నారని కేటీయార్ సెటైర్ వేశారు. తొలి దశ, మలిదళ ఉద్యమాల్లో వందలాది మంది ప్రాణాలు తీసిన కర్కశ కాంగ్రెస్ నాయకులే ఉద్యమాన్ని ఉక్కుపాదంతో అణచివేసే కుట్రకు తెగబడిన వారే ఇపుడు తెలంగాణా గురించి ప్రసంగాలు చేయడం విడ్డూరంగా ఉందన్నారు. తెలంగాణా అస్తిత్వంపైన జరుగుతున్న దాడి ఇది అని ఆరోపించారు. తెలంగాణా తల్లి ఓ వ్యక్తికో ఓ సంస్థకో చెందింది కాదు...అది తెలంగాణా జాతిని జాగృత పర్చే అమృత వల్లి అన్నారు కేటీయార్.



# ఎప్పుడు ఎన్నికలు వచ్చినా 100సీట్లతో బి.ఆర్.ఎస్. గెలవడం ఖాయం

## మరోసారి కేసీయార్ ముఖ్యమంత్రి కావడం అంతే ఖాయం

ఎన్నికల్లో ఇచ్చిన ఏ ఒక్క హామీని కాంగ్రెస్ అమలు చేయలేదని ఆరోపించారు కేటీయార్. రైతుల రుణమాఫీ పూర్తి చేశామని రేవంత్ రెడ్డి అబద్ధాలాడుతున్నారు ..ఒక్క ఘట్ కేసర్ లోనే 1189 మంది రైతులకు రెండు లక్షల లోపు రుణమాఫీ చేయాల్సి ఉంటే ఒక్కరికి కూడా మాఫీ చేయని దుర్మార్గ ప్రభుత్వం కాంగ్రెస్ ది అని కేటీయార్ విరుచుకు పడ్డారు. కాంగ్రెస్ ను ఎందుకు గెలిపించామా అని తెలంగాణా ప్రజలు పశ్చాత్తాప పడుతున్నారన్నారు. రానున్న రోజుల్లో పంచాయతీ, మున్సిపల్, జిల్లా పరిషత్, అసెంబ్లీ- ఏ ఎన్నికలు వచ్చినా బి.ఆర్.ఎస్. పార్టీ ప్రభంజనం ఖాయమని కేటీయార్ ధీమా వ్యక్తం చేశారు. బి.ఆర్.ఎస్. విజయాల సునామీ ఖాయం..కేసీయార్ మళ్లీ ముఖ్యమంత్రి కావడం అంతకన్నా ఖాయం అన్నారు కేటీయార్.







# కాంగ్రెస్ తల్లి, రాజీవ్ గాంధీ విగ్రహాలను గాంధీభవన్ కు తరలిస్తాం



కేసీయార్ ముఖ్యమంత్రి అయిన ఒక్కరోజులోనే కాంగ్రెస్ ప్రభుత్వం సచివాలయంలో పెట్టిన రాజీవ్ గాంధీ విగ్రహాన్ని సకల మర్యాదలతో గాంధీభవన్ కు తరలించి తీరతామని కేటీయార్ స్పష్టం చేశారు. భస్మాసుర హస్తంతో తెలంగాణా ప్రజలను క్షోభ పెడుతోన్న కాంగ్రెస్ తల్లి విగ్రహాన్ని కూడా గాంధీ భవన్ కు తరలిస్తామన్నారు. తెలంగాణా ఉద్యమంలో పాల్గొన్న ప్రతీ ఒక్కరూ తెలంగాణా సంస్కృతిని ప్రేమించే వారు రెండు పనులు చేయాలని పిలుపునిచ్చారు కేటీయార్ 2007లో ఉద్యమ సమయంలో కేసీయార్ హయాంలో రూపొందించిన తెలంగాణా తల్లి విగ్రహాన్నే సోషల్ మీడియాలోని తమ ఖాతాల్లో ప్రతీ ఒక్కరూ ఫోకస్ చేయాలని కేటీయార్ అన్నారు. అదే విధంగా కాంగ్రెస్ ప్రభుత్వం తెలంగాణా సంస్కృతిని అవమానించినందుకు నిరసనగా ప్రతీ ఒక్కరూ రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న తెలంగాణా తల్లి విగ్రహాలకు పాలాభిషేకాలు చేసి కాంగ్రెస్ పాలకుల పాపాన్ని క్షమించాలని కోరదాం అన్నారు కేటీయార్. మేడ్చల్ మల్కాజగిరి జిల్లాలో తెలంగాణా తల్లి విగ్రహావిష్కరణ కార్యక్రమంతో తెలంగాణా జాతిని చైతన్య పర్చేందుకు కృషి చేసిన పార్టీ ఎమ్మెల్సీ, మేడ్చల్ మల్కాజగిరి జిల్లా పార్టీ అధ్యక్షుడు శంభీపూర్ రాజు, కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే కేపీ వివేకానంద గౌడలను కేటీయార్ ప్రత్యేకంగా అభినందించారు. కేసీయార్ ను ముఖ్యమంత్రిని చేసుకునేంత వరకు ప్రతీ ఒక్కరూ అంకిత భావంతో ఇదే ఉత్సాహంతో పనిచేయాలని సూచించారు.



## సవతి తల్లి విగ్రహాన్ని చూసి తెలంగాణా తల్లి రోదిస్తోంది



తెలంగాణా ఉద్యమంలో ఉద్యమకారులపై తుపాకులు ఎక్కుపెట్టిన కాంగ్రెస్ పాలకులు ఇపుడు తన స్థానంలో సవతి తల్లి విగ్రహాన్ని తెచ్చారని తెలంగాణా తల్లి ఆవేదన చెందుతోందని మేడ్చల్ మల్కాజగిరి జిల్లా బి.ఆర్.ఎస్. అధ్యక్షుడు శంభీపూర్ రాజు అన్నారు.వందలాది మంది తెలంగాణా యువకుల మరణాలకు కారణమైన కాంగ్రెస్ పాలకులు తెలంగాణాను మరోసారి ఆగమాగం చేస్తున్నారని శంభీపూర్ విమర్శించారు. 2001లో డిప్యూటీ స్పీకర్ పదవిని .. 2008లో కేంద్ర మంత్రి పదవిని గడ్డిపోచతో సమానంగా వదిలేసి తెలంగాణా రాష్ట్ర సాధన కోసం ఉద్యమించిన యోధుడు కేసీయార్ అని శంభీపూర్ కొనియాడారు. పదవుల కోసం గతంలో బి.ఆర్.ఎస్. ను వీడిన వారు ఆ తర్వాతి ఎన్నికల్లో ఏమయ్యారో అందరికీ తెలుసునన్నారు శంభీపూర్. ఉమ్మడి ఏపీలో సామాన్య కార్యకర్తలకు కూడా మంచి పదవులు కట్టబెట్టిన ఘనత ఎన్టీయార్ ది కాగా.. ఆ తర్వాత కేసీయార్ హయాంలోనే చోటా మోటా నాయకులకు అందలాలు అందాయన్నారు. పార్టీలో మండల స్థాయి కార్యకర్తగా చేరిన తనను జిల్లా స్థాయి పదవితో. .. రాష్ట్ర స్థాయి పదవితో ఆ తర్వాత ఏకంగా ఎమ్మెల్సీ పదవిని.. ప్రభుత్వ విప్ పదవినీ ఇచ్చి కష్టపడేవారిని పార్టీ గుర్తిస్తుందని చాటి చెప్పిన నాయకులు కేటీయార్, కేసీయార్ లే అన్నారు శంభీపూర్ రాజు. నేటి యువత కూడా దీన్ని దృష్టిలో పెట్టుకుని రామన్న ఆదేశాలకు అనుగుణంగా పార్టీ కోసం కృషి చేయాలని కష్టపడి పనిచేయాలని పిలుపు నిచ్చారు.



## ఇప్పుడు ఎన్నికలు వస్తే 100 సీట్లు మనవే



పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీయార్ నాయకత్వంలోనే గ్రేటర్ పరిధిలో అద్భుత విజయాలు సాధించామని కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే కే.పీ.వివేకానంద గౌడ్ అన్నారు. ఇప్పటికిప్పుడు ఎన్నికలు జరిగితే బి.ఆర్.ఎస్. పార్టీకి కనీసంలో కనీసం 100 స్థానాల్లో ఘన విజయాలు ఖాయమన్నారు. కేసీయార్ మరోసారి ముఖ్యమంత్రి అయ్యి తెలంగాణాను ప్రగతి పథంలో పరుగులు పెట్టించడం ముమ్మాటికీ ఖాయమని..ఆ రోజు ఎంతో దూరంలో లేదని కే.పీ.వివేకానంద గౌడ్ ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ సీనియర్ నేతలు తలసాని నివాసయాదవ్,సబితా ఇంద్రారెడ్డి, మల్లారెడ్డి, వేముల ప్రశాంత్ రెడ్డి, బండారి లక్ష్మారెడ్డి, మర్రి రాజశేఖర రెడ్డి, రాగిడి లక్ష్మారెడ్డి, మాధవరం కృష్ణారావు తదితరులు పాల్గొన్నారు. పెద్ద ఎత్తున తరలి వచ్చిన పార్టీ శ్రేణులు ఉత్సాహంగా ఉరకలు వేస్తూ జై తెలంగాణా నినాదాలు చేశారు.

అనిల్ కుమార్ కుంట....
SANDESH PLUS
93933 44405

